కొనసాగుతున్న దత్త జయంతి

- బాబా ఆలయాలకు పోటెత్తిన భక్తజనం
- గ్రామాల్లో పల్లకిసేవ, శోభాయాత్రలతో ఆధ్యాత్మిక వాతావరణం


కుంటాల : బాబాకు పూజలు చేస్తున్న అర్చకులు


కుంటాల : కల్లూరు సాయిబాబా ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

కుంటాల: మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో దత్త జయంతి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. వివిధ ప్రాంతాల భక్తులు తరలిరాగా.. ఆదివారం ఉదయం మహా పాశుపత హోమం పూర్ణాహుతి, దత్తాత్రేయ స్వామిజననం, డోలరోహణం, ఉపనయనం, గోపాలకాల, భిక్షాటన, తీర్థ ప్రసాదం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. రాత్రి స్వామి పల్లకిసేవ పురవీధుల గుండా సాగింది. ఎమ్మెల్యే రామారావు పటేల్ కల్లూరు, లింబా(బి) దత్తాత్రేయ స్వామి ఆలయాల్లో పూజలు చేశారు. కల్లూరు వాసవి కళాశాల ఆధ్వర్యంలో భక్తులకు తాగునీరు ఏర్పాటు చేశారు. బబ్రూ మహారాజ్, ప్రకాశ్‌జోషి ఆధ్వర్యంలో పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 25వేల మంది భక్తులు బాబాను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. భైంసారూరల్ సీఐ నైలు, ఎస్సై భాస్కరాచారి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

సోన్: మండలంలోని న్యూవెల్మల్ గ్రామంలో దత్త జయంతి నిర్వహించారు. వీడీసీ చైర్మన్ రోడ్డు రాజేశ్వర్, కోశాధికారి గంగాధర్ మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో పంచామృతంతో అభిషేకం, పూజలు, మధ్యాహ్న హారతి నిర్వహించినట్లు తెలిపారు. వీడీసీ సభ్యులు తదితరులున్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పీచర, పార్‌పెల్లి గ్రామాల్లోని సాయిబాబా ఆలయంతోపాటు, ఆశ్రమంలలో దత్త జయంతి నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పీచర ఆశ్రమంలో యజ్ఞం చేశారు.


బాసరలో పూజలు తిలకిస్తున్న భక్తులు

భైంసా: బాసరలోని సరస్వతీ అమ్మవారి ఆలయంలో దత్తజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం అమ్మవారి గర్భగుడి పక్కనున్న దత్తాత్రేయస్వామి ఆలయంలో పూజలు చేశారు. బాసరలోని చెరువుకట్టకు ఆనుకుని గుట్టపై ఉన్న దత్తాత్రేయస్వామి ఆలయంలో ఉత్సవాలు నిర్వహించారు. ప్రాంగణంలో అన్నదానం చేశారు.

తానూరు: మండలంలోని బెల్‌తరోడా, దౌలతాబాద్, బొంద్రట్, తానూరు గ్రామాల్లోని దత్తాత్రేయస్వామి ఆలయంలో భక్తులు పూజలు చేశారు. బెల్‌తరోడాలో స్వామివారి శోభాయాత్ర నిర్వహించారు. తానూరు, ఎల్వి గ్రామాల్లో దత్తనామ సప్తాహం ముగిసింది. ఆలయ, గ్రామ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

ఖానాపూర్: మండలంలోని బాదన్‌కుర్తి పంచాయతీ పరిధిలోని చింతల్‌పేట్ గ్రామంలో ఆదివారం దత్తాత్రేయ జయంతి నిర్వహించారు. అర్చకులు బొమ్మెన రాజశేఖర్‌శాస్త్రి ఆధ్వర్యంలో గణపతిపూజ, పుణ్యాహవచనం, పంచామృతాభిషేకం, కాకడ హారతి, తులసి బిల్వపత్రాలతో విశేష పూజ, విష్ణుసహస్ర నామ స్తోత్ర పారాయణం, పల్లకిసేవ తదితర పూజలు నిర్వహించారు.


నిర్మల్‌లో పూజలు చేస్తున్న డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్

భైంసారూరల్: మండలంలోని దేగాం గ్రామంలో జాతర నిర్వహించారు. ఉదయం సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయుడిని ఊయలలో వేసి ఉత్సవాలు జరిపారు. స్వామివారి చిత్రపటం ఊరేగించారు. వందలాదిగా తరలివచ్చిన భక్తులు పూజలు చేశారు. అన్నదానం చేశారు. వాలేగాం సమీపంలోని దత్తాత్రేయ గుట్టపై, వానల్‌పాడ్ దత్త జయంతి ఉత్సవాలు జరిగాయి.

నిర్మల్‌చైన్‌గేట్: నిర్మల్‌లోని గండి రామన్న సాయిబాబా ఆలయంలో ఆదివారం దత్త పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఉదయం సాయిబాబాకు అభిషేకం, అర్చన తదితర పూజాది కార్యక్రమాలకు భక్తులు తరలివచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. భజన బృందం ప్రత్యేక గీతాలు ఆలపించారు. మహిళలు మంగళ హారతులిచ్చారు. కార్యక్రమంలో సాయి దీక్షా సేవా సమితి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అంతకుముందు బాబా ఆలయంలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్‌తో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పూజారులు వీరికి హారతి అందజేశారు.


లక్ష్మణచాంద: పీచరలో యజ్ఞంలో భక్తులు


భైంసారూరల్ : ఊయలలో స్వామివారు


ఖానాపూర్ : వేడుకలో అర్చకులు


సోన్ : న్యూవెల్మల్ సాయిబాబా ఆలయంలో..

అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపిన వ్యక్తిపై కేసు

లక్ష్మణచాంద: అజాగ్రత్తగా ట్రాక్టర్ నడిపి ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుమలత తెలిపారు. శనివారం మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన మేకం నాగన్న.. అజాగ్రత్తగా ట్రాక్టర్ నడుపుతూ సిగ్నల్స్ ఇవ్వకుండా అకస్మాత్తుగా రోడ్డుపై ఆపాడు. దీంతో వెనుక నుంచి అదే గ్రామానికి చెందిన నగేశ్ బైక్‌పై వచ్చి ట్రాక్టర్‌ను ఢీకొట్టాడు. ఈఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. ఆదివారం నగేశ్ ఫిర్యాదు మేరకు నాగన్నపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

'సస్పెన్షన్ ఎత్తివేయడం హర్షణీయం'

కుంటాల: ఉద్యమ నాయకుడు, తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ ఆరేపల్లి విజయ్‌కుమార్‌పై ప్రభుత్వం సస్పెన్షన్ ఎత్తివేయడం హర్షణీయమని తెలంగాణ పీపుల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ నిర్మల్ జిల్లా కన్వీనర్ శ్రీనివాస్ రాజు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇథనాల్ కంపెనీకి వ్యతిరేక పోరాట కమిటీ తరఫున చేసే ధర్నాకు పెద్దఎత్తున ప్రజలు హాజరవుతారని భావించిన ప్రభుత్వం దిగి వచ్చి విజయ్‌కుమార్ ఇంటికి వచ్చి సస్పెన్షన్ ఎత్తివేత ఆర్డర్ ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం స్పందించి గుండంపల్లి ప్రజలపై చేసిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఎస్‌జేడబ్ల్యూహెచ్‌ఆర్సీ జిల్లా వైస్ చైర్మన్‌గా లక్ష్మణ్‌రావు

భైంసాటౌన్: ఎస్‌జేడబ్ల్యూహెచ్‌ఆర్సీ (సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్) జిల్లా వైస్ చైర్మన్‌గా మాటేగాంకు చెందిన లక్ష్మణ్‌రావు పటేల్ నియమితులైనట్లు ఉత్తర తెలంగాణ రాష్ట్ర చైర్మన్ సాప పండరి తెలిపారు. ఈ మేరకు ఆదివారం నియామకపత్రం అందించినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు సింగ్, సాయికిరణ్, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

విద్యుత్ బిల్లులు చెల్లించాలి

లక్ష్మణచాంద: మండలంలోని గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న వ్యవసాయ విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఏఈ మహేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సర్వీస్ చార్జీల కింద రూ.360ను ఈనెల 30లోగా చెల్లించాలని రైతులకు సూచించారు.

క్లుప్తంగా

'డబుల్' ఇళ్లకు దరఖాస్తుల స్వీకరణ

భైంసాటౌన్: మండలంలోని దేగాంలో నిర్మించిన 40 డబుల్ బెడ్‌రూం ఇళ్ల కేటాయింపు కోసం గ్రామపంచాయతీ స్థాయిలో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఈనెల 16,17,18 తేదీల్లో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో, డీటీలు అందుబాటులో ఉంటారని.. వారికి దరఖాస్తులు అందజేయాలని సూచించారు. ఆర్డీఓ, డీపీఓ నోడల్ అధికారులుగా వ్యవహరిస్తారని పేర్కొన్నారు.

వాహనాలు తనిఖీ


డ్రంకెన్ డ్రైవ్ టెస్టు చేస్తున్న ఎస్సై అశోక్

లోకేశ్వరం: వాహనదారులు విధిగా రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని ఎస్సై అశోక్ అన్నారు. ఆదివారం మండలంలోని పంచగుడి వంతెన వద్ద వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వాహనదారుల ధ్రువపత్రాలు పరిశీలించారు. ఆయన వెంట పోలీసులు ఉన్నారు.

17నుంచి క్రీడా పోటీలు

కుభీర్: మండలస్థాయి సీఎం కప్ పోటీలు ఈనెల 17 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నవనీత్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మంగళవారం నుంచి మూడు రోజులపాటు కుభీర్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

వసతిగృహం తనిఖీ

ముధోల్: మండలకేంద్రంలోని ఎస్సీ వసతిగృహాన్ని ఆదివారం ఎస్సై సంజీవ్‌కుమార్ తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట ప్రత్యేకాధికారి దేవేందర్, వార్డెన్ శారద, విద్యార్థులు ఉన్నారు.

బాటసారిని ఢీకొట్టిన బస్సు

ముధోల్: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం సమీపంలో నడుచుకుంటూ వెళ్తున్న బాటసారిని భైంసా వైపు వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొట్టిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ముధోల్‌లోని నయాబాదికి చెందిన మధు బస్టాండ్ నుంచి నయాబాదికి నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి బస్సు ఢీ కొనడంతో గాయపడ్డాడు. స్థానికులు, గ్రామస్తులు 108కు సమాచారమిచ్చారు. సిబ్బంది వచ్చి అంబులెన్సులో భైంసా ఏరియాసుపత్రికి తరలించారు. అనంతరం బస్సును పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

యువకుడికి గాయాలు


యువకుడిని ఆసుపత్రికి తీసుకెళ్తున్న సిబ్బంది

మామడ: మండలంలోని కొరిటికల్ గ్రామానికి చెందిన మేకల సునీల్ ఆదివారం గ్రామ సమీపంలో పంట చేన్లకు వెళ్లే రోడ్డుపై బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. స్థానికులు.. 108 సిబ్బందికి సమాచారం ఇవ్వగా ఈఎంటీ శేఖర్ ప్రాథమిక చికిత్స చేసి అంబులెన్స్‌లో జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు.

కోతుల దాడిలో చిన్నారికి స్వల్పగాయాలు

ఖానాపూర్: పట్టణంలోని పద్మావతినగర్ కాలనీలో ఆదివారం కోతుల దాడిలో ఓ చిన్నారి స్వల్పంగా గాయపడ్డాడు. కాలనీకి చెందిన మాజీ ఎంపీటీసీ జమీల్ కుమారుడు షా జబీను కుక్కలు, కోతులగుంపు తరమడంతో పాటు కోతులు ఒక్కసారిగా దాడి చేశాయి. సమీపంలో ఉన్నవారు స్పందించడంతో ముప్పు తప్పింది. రోజురోజుకు కోతుల దాడులు పెరుగుతున్నా.. అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణవాసులు వాపోతున్నారు.

బాధిత కుటుంబానికి సాయం


సాయం అందిస్తున్న సభ్యులు

లక్ష్మణచాంద: మండల కేంద్రంలో ఆర్‌ఎంపీగా పని చేసే సాగర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆదివారం మండల ఆర్‌ఎంపీల యూనియన్ సభ్యులు తమ వంతుగా రూ.10వేలు జమ చేసి.. బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. యూనియన్ ఉపాధ్యక్షుడు నాగుల రాజు, సభ్యులు శంకర్, భక్తదాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైకి సన్మానం

ముధోల్: నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్సై సంజీవ్‌ను ఆదివారం ముధోల్ గ్రామస్తులు సన్మానించారు. పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైని సత్కరించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ద్వితీయ వార్షికో త్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మూడు రోజులు పూజలు చేశారు. ఆదివారం ఉదయం అమ్మవారికి అభిషేకం, హోమం, కుంకుమార్చన, బలిదానం తదితర పూజలు చేపట్టారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు శ్రీహరిరావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజు కుమార్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అర్జుమంద్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, ఆలయ చైర్మన్ శ్రీకాంత్, కౌన్సిలర్లు భక్తులు పాల్గొన్నారు.


ఆలయం వద్ద డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు, మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్, నాయకులు

సంతోషీమాత జాతర

లోకేశ్వరం: మండలంలోని బామ్ని(కే) సంతోషిమాత వార్షికోత్సవం ఆదివారం ముగిసింది. రెండు రోజులపాటు సాగిన జాతర సందర్భంగా భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఆవరణలో హోమం నిర్వహించి మొక్కులు సమర్పించుకున్నారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఆడపడుచులకు ఒడిబియ్యం పోసి దుస్తులు పెట్టి ఆశీర్వాదం తీసుకున్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

కడెం: మండలంలోని ధర్మాజీపేట్ గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయ 18వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. అర్చకులు చిన్ననర్సయ్య, చంద్రశేఖర్ అభయాంజనేయస్వామికి పంచామృతాభిషేకం, కుంకుమపూజ, ప్రత్యేక హోమం జరిపించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో నాయకులు, గ్రామ పెద్దలు తదితరులున్నారు.


బామ్ని(కే)లో సంతోషీమాత

బీజేపీ బలోపేతానికి కృషి చేయండి

- ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

భైంసాటౌన్: బీజేపీకి బూత్ కమిటీలే పట్టుగొమ్మలని.. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఎమ్మెల్యే పి.రామారావు పటేల్ అన్నారు. ఆదివారం ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. అనంతరం భైంసా మండలం ఇలేగాం గ్రామంలో 159వ బూత్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎన్నికైన కాత్రే మాధవ్‌రామ్‌ను శాలువాతో సన్మానించి అభినందించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవి పాండే, గోపాల్ సర్దా, నియోజకవర్గ కన్వీనర్ సాయినాథ్, జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.


బూత్ కమిటీ అధ్యక్షుడికి నియామకపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్

పేదల కోసమే సేవా కార్యక్రమాలు

ఖానాపూర్: పేదలకు అండగా నిలిచేందుకే సేవా కార్యక్రమాలు చేపడుతున్నానని నిర్మల్ శాంతినికేతన్ మానసిక దివ్యాంగుల కేంద్రం వ్యవస్థాకుడు, ఖానాపూర్‌కు చెందిన ఎన్ఆర్ఐ పన్నెల జనార్దన్ అన్నారు. పట్టణంలోని అంబేద్కర్‌నగర్ కాలనీకి చెందిన గల్ఫ్ కార్మికుడు సంగర్తి జానీ గుండెపోటుతో, అతని భార్య మున్సిపల్ కార్మికురాలు కవిత విద్యుత్‌షాక్‌తో మృతి చెందగా వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా మారారు. జనార్దన్ పిల్లల పేరిట రూ.లక్ష ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ఇటీవల స్వస్థలానికి వచ్చిన జనార్దన్‌ను ఆదివారం అనాథ పిల్లలు తమ ఇంటికి తీసుకొచ్చి సన్మానం చేశారు. చింతపండు రవి, బీసీ రమేశ్, వేల్పుల అశోక్, శంకర్, రాజన్న, భూమన్న, నరేందర్, ప్రవీణ్ ఉన్నారు.


జనార్దన్‌ను సన్మానిస్తున్న కాలనీవాసులు

అల్ఫోర్స్‌లో మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్

నిర్మల్‌టౌన్: శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని జిల్లాకేంద్రంలోని అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో ఆదివారం మ్యాథ్స్ ఒలింపియాడ్ టెస్ట్ నిర్వహించారు. నిర్మల్, భైంసా కేంద్రాలుగా ఐదో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన ఈ టెస్ట్‌లో 882 మంది పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన వారికి ఈనెల22న జాతీయ గణిత దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ అల్ఫోర్స్ జూనియర్ కళాశాలలో బహుమతులు ప్రదానం చేయనున్నట్లు పేర్కొన్నారు. వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రామానుజన్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాఠశాలల యజమాన్యాలు, ప్రిన్సిపాళ్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


మ్యాథ్స్ టెస్ట్ రాస్తున్న విద్యార్థులు

ప్రతిభ కనబరిస్తే బహుమతులు

కడెం: పదోతరగతి చదువుతున్న విద్యార్థులు వార్షిక ఫలితాల్లో ప్రతిభ కనబరిస్తే పురస్కారాలు అందజేస్తానని ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత, మండలంలోని లింగాపూర్ పాఠశాల జీవశాస్త్ర ఉపాధ్యాయుడు వాల్గొట్ కిషన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కడెం, లింగాపూర్, పాతమద్దిపడగ, అంబారిపేట్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ, నచ్చన్‌ఎల్లాపూర్ గురుకులాల్లో ప్రతిభ కనబర్చిన వారికి నగదు పురస్కారం, కెరీయర్ గైడెన్స్ బుక్‌లెట్ అందించి ఎమ్మెల్యేతో సన్మానం ఏర్పాటు చేస్తామని తెలిపారు.

మల్లన్న బోనాల పండుగ

మామడ: మండలంలోని కమల్‌కోట్ గ్రామంలో ఆదివారం మల్లన్న బోనాల పండుగ జాతర నేపథ్యంలో మల్లన్నస్వామి ఆలయాన్ని ముస్తాబు చేశారు. ఉదయం మహిళలు బోనాలతో ఆలయానికి వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదం అందించారు.

నేటి నుంచి ప్రతిష్ఠాపన

సోన్: మండలంలోని సంఘంపేట్‌లో హనుమాన్ ఆలయ ఆవరణలో సోమవారం నుంచి మూడు రోజులపాటు నవగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించనున్నట్లు తాజా మాజీ సర్పంచ్ మారి విలాస్, వీడీసీ సభ్యులు లక్ష్మీనారాయణ, పంచు లింగన్న, గజ్జల గంగన్న, గొర్రె శ్రీనివాస్ ఆదివారం తెలిపారు. హోమం, పూజలతోపాటు చివరిరోజు అన్నదానం ఉంటుందని పేర్కొన్నారు.

మహాపడి పూజ

లోకేశ్వరం: మండలంలోని రాజూర గ్రామంలో 18వ సారి అయ్యప్ప దీక్ష స్వీకరించిన గంగాధర్, చిన్న దేవారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మహాపడి పూజ ఏర్పాటు చేశారు. ఆర్మూర్ గురుస్వామి సుబ్బారావు, చిన్నయ్య, మూర్తి, అంజయ్య, హరిప్రసాద్, శ్రీధర్ గురుస్వాముల ఆధ్వర్యంలో మహాపడి పూజ జరిపించారు. ప్రతిమలకు పాలు, తేనె, పెరుగు, నెయ్యి, పంచామృతాలతో అభిషేకం చేశారు. సమీప ప్రాంతాల స్వాములు పాల్గొన్నారు. నిర్మల్ కళాకారుల పాటలు, భజనలు ఆకట్టుకున్నాయి.


అభిషేకం చేస్తున్న గురుస్వామి

నాన్‌టీచింగ్ సిబ్బందికి వేతనాలు పెంచాలి

భైంసాటౌన్: కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ వర్కర్లకు తమకు నెలకు రూ.26వేల వేతనం చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సునీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని కేజీబీవీ గేటు వద్ద ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో ఆదివారం నిరసన తెలిపారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన చేపట్టినట్లు తెలిపారు. 18 ఏళ్లుగా పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లను రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ విధానం రద్దు చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సాగర, గోదావరి, లక్ష్మి, గంగాసాగర, మౌనిక, గోపమ్మ తదితరులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న నాన్‌టీచింగ్ వర్కర్లు

'బీఆర్ఎస్ హయాంలో ప్రజాధనం వృథా'

ఖానాపూర్: గత పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగమైందని మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు దయానంద్ అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పెంబి మండలంలోని పసుపుల వంతెన, కడెం మండలంలోని గంగాపూర్ వంతెన, ఖానాపూర్ పట్టణంలోని శ్మశాన వాటికలు ఇష్టానుసారం నిర్మించడంతో వరదల్లో కొట్టుకుపోయాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ వదిలేసిన అభివృద్ధి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేస్తుందన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ఉన్న పార్కు పనుల్లో రూ.లక్షల్లో అక్రమాలు జరిగాయన్నారు. వైస్ చైర్మన్ కావలి సంతోష్, పార్టీ పట్టణాధ్యక్షుడు నిమ్మల రమేశ్, నాయకులు కిశోర్‌నాయక్, జన్నారపు శంకర్, తోట సత్యం, షౌకత్‌పాషా, మడిగెల గంగాధర్, మాజీద్, గంగనర్సయ్య, రాజేందర్, నర్సయ్య, శేషాద్రి, రాము, సచిన్, మీర్జాబేగ్, సాజిద్, శ్రీహరి తదితరులు ఉన్నారు.


మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సత్యం

అటెన్షన్ ప్లీజ్.. పశువుల సంచారంతో ముప్పు



ఖానాపూర్: పట్టణంలోని ప్రధాన రోడ్లపైనే పశువులు యథేచ్ఛగా తిరుగుతూ వాహనదారుల ప్రమాదాలకు కారణమవుతున్నాయి. ఇటీవల కొందరు పశువుల యజమానులకు మున్సిపల్ ఆధ్వర్యంలో జరిమానాలు విధించినప్పటికీ పరిస్థితిలో మార్పు రాలేదు. పశువులను రోడ్లపైకి రాకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రశ్నించాల్సిన అధికారి: మనోహర్, మున్సిపల్ కమిషనర్, ఫోన్: 78421 50545